18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
28 సెప్టెంబర్ 2024 | శనివారం | పేజీలు : 11

# నేడు నల్సార్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

## రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నందున నల్సార్ యూనివర్సిటిలో ఏర్పాట్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పర్యవేక్షించారు. నేడు నల్సార్ యూనివర్సిటీ 21వ, స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నల్సార్ యూనివర్సిటి లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పర్యవేక్షించారు. యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఏర్పాట్ల గురించి నల్సార్ యూనివర్సిటి మిగతా 3లో



### చేసిన మంచిపని

# చరిత్రలో నిలిచిపోతుంది

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు
- హాజరైన టిడిపి మాజీ ఎమ్మెల్యే , బిజెపి నాయకలు



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు27): 2 లో

# జల్ పల్లి చెరువు అభివృద్ధికి కృషి

- హెచ్ఎండిఏ నిధులు విడుదల చేయాలి
- జల్ పల్లి చెరువును సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):జల్ పల్లి పెద్ద చెరువును సుందరీకారంగా తీర్చిదిద్ది, చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేసి,నీరు వృధా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలోని పెద్ద చెరువును శుక్రవారం హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, చెరువు మధ్యలో లేక్ వ్యూవ్ రెస్టారెంట్, పి7 రోడ్డు నీరు ఎలా మళ్ళించాలి, చెరువును సుందరీకర ణకు సంబంధించి హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికా రులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ. గతంలో... మిగతా 2లో



# భరోసా లేని వ్యవసాయం

- ఖరీఫ్ సగానికి వచ్చిన అందని రైతు భరోసా పెట్టుబడి సాయం
- సేకరణ పేరిట హడావిడి చేస్తున్న ప్రభుత్వం
- సీజన్ ముగిసే లోపైన అందుతుందా.... రైతు భరోసా అంటున్న రైతులు

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): తెలంగాణలో గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్న ఉద్దేశంతో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మొదట ఎకరాకు 4 వేల చొప్పున చెల్లించింది. ఆ తరువాత 5 వేలకు పెంచింది. ఏడాదికి ఎకరాకు పదివేల చెల్లించింది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద పదిహేను వేల ఇస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు దాటింది. అయినా ఇప్పటికీ రైతు భరోసా అందడం లేదు. ఇప్పటికే రైతులు అప్పులు చేసి పంటలు వేశారు.

### హిమాయత్ సాగర్ చెరువు వద్ద

# భారీగా పెరిగిన వరద ఉధృతి

దీంతో చెరువుకు పెరిగిన సందర్శకుల తాకిడి
ఫోటోలు వేస్తూ సెల్ఫీలు తీసుకుంటున్న వైనం



ప్రమాదకరంగా సెల్ఫీలు తీసుకుంటున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27) : హిమాయత్‌సాగర్ చెరువులో వరద ఉధృతి పెరగడంతో డ్యాం అధికారులు ఒక్క ఫీట్ మేర గేట్లను తెరిచారు. దీంతో ఆ నీటి ప్రవాహాన్ని చూడటానికి సందర్శకులు హిమాయత్‌సాగర్ ఆయనకట్టు దిగువ ప్రాంతానికి తాకిడి పెరిగింది. కొంత మంది అతి ఉత్సాహంతో నీటి ప్రవాహంలోకి దిగి సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇలా సెల్ఫీలు తీసుకునే క్రమంలో అదుపు తప్పి ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సందర్శకులను హెచ్చరిస్తున్నారు. దీనికితోడు ఇలా ప్రవాహంలోకి దిగే వారిని అడ్డగించేందుకు పోలీసులు లేకపోవడంతో యువకులు మరింత రెచ్చిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్ కుమార్.

# సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాల వల్ల ప్రజలకు అష్ట కష్టాలు

- దామగుండంను రక్షించుకోడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాల మూలంగా ఏ మాత్రం అభివృద్ధి జరగడం లేదని ఈ ప్రభుత్వ హయాంలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కులుస్తూ తీవ్ర అన్యాయం చేస్తు న్నారని, పెద్దోళ్ల జోలికి మాత్రం వెళ్లడం లేదని ఆయన మండిపడ్డారు. తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో శుక్రవారం నాడు నిర్వహిం చిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను ఈ ప్రభుత్వం నిలువుగా ధ్వంసం చేస్తుందని, తమ కుటుంబ సభ్యుల తోపాటు పెద్దోళ్ల జోలికి ఎందుకు వెళ్లడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చి వేయడం మిగతా 3లో

# చేసిన మంచిపని చరిత్రలో నిలిచిపోతుంది



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు27): మానవాళికి భూ ప్రపంచం మీద ఏదీ శాశ్వతం కాదని, మనం చేసిన మంచి పనే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పట్టణంలోని పధ్మశాలి సంఘం నాయకులు ఘణంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెబాబయ్యలు హాజరయ్యారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సమాజంలో మనుషుల మద్య కుట్రలు, కుతంత్రాలు పెరిగిపోయాయని, అప్పటి కాలంలో ఎంతో త్యాగ నిరతితో పోరాటాలు చేసి మనందరికి స్వేచ్చ నిచ్చిన మహనీయుల వల్లనే ప్రస్తుతం అందరూ ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టి పోయాయని, పాలకులు స్వార్ధంతో ఆలోచించకుండా త్యాగ నిరతితో వ్యవహరించినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ పద్మశాలిలు పద్మావతి అమ్మవారి ఆడపడచులేనని అందుకే వారిని పద్మశాలీలుగా అభివర్ణిస్తామన్నారు. ఈ అంశాలు తిరుమల తిరుపతి దేవస్థానంలోని గ్రందాలలో చదివినట్లు ఆయన తెలిపారు. ఎంతో గొప్ప జాతీలో పుట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన చేసిన సేవ, త్యాగాలే దే శానికి ఆదర్శమయ్యిందన్నారు. బిజే పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా, ఆర్ధికంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరు బస్వం అప్ప, హరినాథ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, జాంగారి రవి, ముభారక్, డాకం మనీష్, బాలునాయక్, నరేశ్, లింగారెడ్డిగూడ అషోక్, పద్మశాలీ సంఘం అధ్యక్షులు కోట జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్, ప్రదాన కార్యదర్శి చెన్న బాలరాజ్, బాసర రాజేందర్, నరేందర్, దాస రమేశ్, ఎర్వ రమేశ్, బుచ్చయ్య, యాదగిరి, చెరుకు రాములు, మురళి, శ్రీనివాస్, నర్సింలు, ఆంజనేయులు, లక్ష్మి, కీర్తన, రుద్ర, శారధ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# జల్ పల్లి చెరువు అభివృద్ధికి కృషి



**మొదటిపేజీ తరువాయి...** పెద్ద చెరువు అభివృద్ధికి సంబంధించి తొమ్మిది కోట్ల హెచ్‌ఎండిఏ నిధులు రూపాంతరం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కొంత వర్క్ అయిన, మిగిలిన వర్క్ అంతా కూడా పెండింగ్ కావడం జరిగిందన్నారు. చెరువు అభివృద్ధికి సంబంధించిన బ్యాలెన్స్ అమౌంట్ 9 కోట్ల 70 లక్షల రూపాయల హెచ్‌ఎండి నిధులను తిరిగి రీఎస్టిమేట్ చేసి పంపించి చెరువు సుందరీ కరణ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జల్ పల్లి మున్సిపాలిటీకి అనేక నిధులు వేచ్చించి మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ఎక్కువగా పేద ప్రజలు జీవిస్తున్నారని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి వలన ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 25 కోట్ల ఎస్ జిఎఫ్ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపి వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిన ఎస్ జిఎఫ్,హెచ్‌ఎండిఏ నిధులను విడుదల చేస్తే జల్ పల్లి మున్సిపాలిటీలో 75% పనులు పూర్తవుతాయన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ రావాల్సిన నిధులనురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి, హెచ్‌ఎండిఏ అధికారులు, మున్సిపల్ డిఈ వెంకన్న, జల్ పల్లి బిఆర్‌ఎస్ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు షేక్ ఫ మీద అఫ్జల్, పల్లపు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు షర్ఫుద్దీన్ హమీద్, యంజల జనార్ధన్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, సీనియర్ నాయకులు సయీద్ పటేల్, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఊరు ప్రభుత్వ భూమిని కాపాడండి..

**- శంకర్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట శేరిగూడ గ్రామస్తుల ధర్నా - సర్వేనెంబర్ లేని భూమి కొనుగోలుదారులపై చర్యలు ఎక్కడ....? - 40 ఎకరాల నది నాలా భూమి కబ్జా అవుతున్న పట్టించుకోని అధికారులు - ముడుపులు ముట్టడంతో అధికారుల చర్యలు శూన్యం - ఇరిగేషన్ అధికారుల అడ్రస్ ఏది...?**



శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27) మా ఊరు ప్రభుత్వ భూమిని కాపాడండి అని శంకర్పల్లి మండలం శేరిగూడ గ్రామస్తులు శంకరపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నాకు దిగారు. శంకర్పల్లి స్థానిక చౌరస్తా నుండి రెవెన్యూ ఆఫీస్ వరకు అధికారులకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం శేరిగూడ గ్రామంలోని మల్లన్న దేవాలయం వెనుక భాగంలో గల సర్వేనెంబర్ లేని నది నాలా కు సంబంధించిన 40 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు తమ గ్రామంలోని కొందరి వద్ద అతి తక్కువ రేటుకు కొనుగోలు చేసి ప్రభుత్వ భూమిని దోచేస్తున్నారని అన్నారు. దీనికి సంబంధించిన విషయంపై మూడు నెలలుగా రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన, నామమాత్రంగా సర్వే చేసి కొనుగోలుదారులకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. జూలై 22వ తేదీ రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి బౌండరీలు వేశారు. వెంటనే కొనుగోలుదారులు అధికారులు వేసిన బౌండరీలను తొలగించి, గ్రామపంచాయతీ సిబ్బంది పై దాడి చేశారని గ్రామస్తులు తెలిపారు. వెంటనే రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు తమ గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడాలని, ప్రభుత్వ భూమిని కొనుగోలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోతే రెవెన్యూ కార్యాలయం మరియు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ విషయంపై శంకర్పల్లి తాసిల్దార్





సురేందర్ మాట్లాడుతూ వెంటనే ఇరిగేషన్ అధికారులతో కలిసి నాలా భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిగూడ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాచారం మండల నూతన మండల విద్యాధికారిగా పాండురంగారెడ్డి బాధ్యతలు స్వీకరణ



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 27 ) :.యాచారం మండల నూతన విద్యాధికారిగా మండల కార్యాలయంలో పాండురంగారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలని కోరారు. పాఠశాలలోని మౌలిక వసతుల పైన దృష్టి సారించాలని సూచించారు.టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాల్వాతో సన్మానం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యాచారం మండల యుటిఎఫ్ అధ్యక్షులు పి అంజయ్య , ప్రధాన కార్యదర్శి ఏ ధనరాజ్, మండల కార్యదర్శులు టి యాదయ్య,పి లక్ష్మయ్య, కే జగదీష్, కే రమేష్, బి.ఏ. సంజయ్. తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపి పార్టీ సభ్యత కార్యక్రమాలు

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రఘు రం గౌడ్**



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన ఎంతో గొప్ప పరిపాలన అలాగే హిందూ సమాజం మరియు ఇతర మతస్తులు ఎంతోఅభినందిస్తున్నారని రఘురాం గౌడ్ అన్నారు. మండల పరిధిలోని భైర్ ఖాన్ పల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్ సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు గోగికర్ నర్సింగ్, కొట్టం అశోక్ రెడ్డి, యువ మోర్చ నాయకులు కొట్టం విజయ్ రెడ్డి,శ్యామల శంకర్ రెడ్డి, బంధం సురేష్, తదితరులు పాల్గొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సభ్యత్వం గ్రామంలో సెల్ఫోన్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్ ఫేర్ ఎంతో అవసరం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం మండల తహసీల్దార్ మరియు విద్యాధికారి చంద్రశేఖర్ సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ అజం అలీ మాట్లాడుతూ..విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులపట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ఉపాధ్యాయులు పరిశీలించారు.అనంతరంమండల విద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్ ఎంతగానో దోహద పడుతాయని అన్నారు.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులు ఏర్పాటు చేసిన పరికరాల గురించి వివరించారు.ఇలాంటి ప్రదర్శనల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చితే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పటాలను పరికరాలను విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాలను వెలికి తీసే ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కృష్ణ, భాగ్యరాజు, శ్రీశైలం, శ్రీధర్, వేణు మాధవి ,నర్మదా, మానెమ్మ, నస్రిన్, స్వాతి, శాలిని, సాయి రూప, స్పందన, మౌనిక, అన్నపూర్ణ లతో పాటు తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 27) : స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు.లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ ఓ శ్రీనివాసులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె హరిత , గుండా భాగ్యమ్మ ధనరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భరోసా లేని వ్యవసాయం...!

● ఖరీఫ్ సగానికి వచ్చిన అందని రైతు భరోసా పెట్టుబడి సాయం ● సేకరణ పేరిట హడావిడి చేస్తున్న ప్రభుత్వం ● సీజన్ ముగిసేలోపైన అందుతుందా రైతు భరోసా అంటున్న రైతులు



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)ః తెలంగాణలో గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్న ఉద్దేశంతో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మొదట ఎకరాకు 4 వేల చొప్పున చెల్లించింది. ఆ తరువాత 5 వేలకు పెంచింది. ఏడాదికి ఎకరాకు పదివేల చెల్లించింది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద పదిహేను వేల ఇస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు దాటింది. అయినా ఇప్పటికీ రైతు భరోసా అందడం లేదు. ఇప్పటికే రైతులు అప్పులు చేసి పంటలు వేశారు. ఆరేళ్లుగా అందుకుంటున్నా రైతులు ఈసారి ఎక్కువ సాయం అందుతుందని ఆశించారు. కానీ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**రుణమాఫీ కొందరికే...**

ఆగస్టు 15 నాటికి రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే సాంకేతిక సమస్యలు రేషన్ కార్డులు లేకపోవడం వంటి కారణాలతో మండలంలో చాలా మందికి రుణమాఫీ కాలేదు. ఇప్పటికి రైతులు రుణమాఫీ కోసం అధికారులు చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు రైతు భరోసా పై ఇప్పటికే అభిప్రాయ సేకరణ పేరిట హడావిడి చేసిన ప్రభుత్వం ఎవరికి ఇస్తామని దానిపై స్పష్టత లేదు.

**6 గ్యారంటీలలో కీలకం**

గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా కీలకమైంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం ఇవ్వగా దానిని కొనసాగింపుగా రైతు భరోసా కింద ఎకరాకు ఏటా 15000 ఇస్తామని హామీ ఇచ్చింది. ఒక రైతు కూలీలకు కూడా ఏడాదికి 12 వేల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. యాసంగిలో పాత పద్ధతిలో ఎకరానికి 5వేల చొప్పున పెట్టుబడి సాయం అందించారు. ప్రస్తుతం మండలంలో వానకాలం సాగు తుది దశకు వచ్చిన రైతు భరోసా ఊసే లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

**సాగు భూములకే సాయం**

గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకంలో అనేక తప్పిదాలు ఉన్నాయని అనర్హులకు కూడా పెట్టుబడి సాయం అందుతుందని ప్రస్తుతం ప్రభుత్వం భావించింది. గుట్టలు కొండలు, సాగుకు యోగం కానీ భూములకు రైతుబంధు అందినట్లు గుర్తించింది. సాగు చేస్తున్న భూములకే పెట్టుబడి సాయం ఇవ్వాలని చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలో రైతుల అభిప్రాయాలు సేకరించింది. జిల్లా కేంద్రంలో మంత్రులకు కూడా వర్క్ షాపులు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నారు. పది ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇవ్వాలా.. ఐదు ఎకరాలకు కుదించాలా అనే అంశం పైన చర్చించారు. అయితే ఈ ప్రక్రియ పూర్తయిన ఇప్పటివరకు విధివిధానాలు ప్రకటించలేకపోవడం గమనార్హం.

**వర్షాలతో మరింత నష్టం**

ఇక ఇటీవల కురిసిన భారీ వర్షాలు నష్టాలు మిగిల్చాయి. భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగడంతో పంటలు నీట మునిగాయి. కొన్నిచోట్ల కొట్టుకపోయాయి. పంటలు కుళ్ళిపోగా చాలా చోట్ల విపరీతంగా కలుపు పెరిగింది. ఈ పంటలు కొట్టుకపోవడంతో పెట్టుబడి వృధా అయ్యింది. ఇప్పటికే పెట్టుబడి సాయం అందక ఇబ్బంది. పడ్డ రైతులు ఇప్పుడు వర్షాలతో పంటలు నష్టపోయి మరింత ఆందోళన చెందుతున్నారు. దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారంతో పాటు రైతు భరోసా డబ్బులు త్వరగా ఇవ్వాలని కోరుతున్నారు.

**పెట్టుబడి అందించాలి**
**: ఆనందం అక్నాపూర్ రైతు**



వ్యవసాయం సీజన్ ప్రారంభమై మూడు నెలలైనా పెట్టుబడి సాయం అందలేదు. చాలామంది రైతులకు రుణమాఫీ కూడా కాలేదు. పెట్టుబడులకు ప్రైవేటుగా అప్పు చేయవలసి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం సాయం అందించాలి.

**అప్పు చేయవలసి వచ్చింది**
**: బ్రహ్మానంద రెడ్డి కుమ్మరిగూడ రైతు**



ఈ ఏడాది ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదు. రైతు భరోసా కింద ఎకరాకి 7,500 ఇస్తుందని ఆశగా చూసాం వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడిచిన పెట్టుబడి అందలేదు. కొన్నేలుగా రైతుబంధు డబ్బులు పెట్టుబడికి ఎంతగానో ఉపయోగపడేవి ఈసారి అప్పు చేయవలసి వచ్చింది.

**సీజన్ ప్రారంభంలోనే ఇవ్వాలి**
**: రామయ్య (కడిచేర్ల రైతు)**



రైతు భరోసా కింద ప్రభుత్వం డబ్బులు జమ చేయలేదు. పంట పెట్టుబడి కోసం ఇతరుల వద్ద అప్పులు చేస్తున్నాం. ఏటా సీజన్లో లోనే డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయ్యేవి .గత యాసంగి ఆలస్యం అయ్యింది. ఈ ఖరీఫ్‌లో ఇప్పటివరకు వరకు ఇవ్వలేదు. సీజన్ ప్రారంభంలో ఇస్తేనే రైతులకు అప్పుల బాధ తప్పుతుంది.

# బోడుప్పల్‌లో మంగళగౌరి షాపింగ్ మాల్ ప్రారంభం

● ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ప్రముఖ సినీతార కుమారి కృతిశెట్టి



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)ః బోడుప్పల్‌లో మంగళగౌరి షాపింగ్ మాల్ ప్రారంభమైంది. ఈ షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీతార కుమారి కృతిశెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అద్భుతమైన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. అంటూ ఇంత అందమైన, అన్ని బ్రాండులూ అందుబాటులో ఉండే అత్యంత సౌకర్యవంతమైన షోరూమ్ ను బోడుప్పల్లో నెలకొల్పినందుకు డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంలో కృతిశెట్టి మంగళగౌరి షాపింగ్ మాల్ వారి ప్రారంభోత్సవ మరియు దసరా-దీపావళి ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... తమ షోరూమ్లో అన్ని తరాల కుటుంబసభ్యుల అభిరుచులకు సరిపడే 4 లక్షల వెరైటీలు లభిస్తున్నాయనీ, ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు, ప్రత్యేకమైన వేడుకలకు మంగళగౌరి షాపింగ్ మాల్ ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. రానున్న పండగలు వివాహాది శుభకార్యాల సీజన్లకు బోడుప్పల్ వాసులు తమ మంగళగౌరి షాపింగ్ మాల్ కి విచ్చేసి అద్భుతమైన ఆఫర్లతో పాటు సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయగలరని ఆకాంక్షించారు.



## నేడు నల్సార్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాఖ

**మొదటిపేజీ తరువాయి...** వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు కలెక్టరుకు వివరించారు. ఆడిటోరియంలోని సీటింగ్ ను, లైటింగ్, పిఏ సిస్టం, డయాస్, భద్రత ఏర్పాట్లను కలెక్టరు పరిశీలించారు. అదేవిధంగా రోడ్లు మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, మోబైల్ టాయిలెట్స్, పాసులు సంబంధిత శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనులను కలెక్టరు పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు తెలియజేసారు.

## సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాల వల్ల
# ప్రజలకు అష్ట కష్టాలు

**మొదటిపేజీ తరువాయి...** చాలా అన్యాయం అని ప్రజల దృష్టి మళ్లించడానికే సీఎం రేవంత్ రెడ్డి కొత్తకొత్త నాటకాలు ఆడుతున్నారని, ఇప్పటికే సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని,రైతు భరోసా ఇవ్వడం లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ఏవి కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఆయన అన్నారు. ఎంతో మంది రైతులు రుణమాఫీ కాకా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎక్కడబడితే అక్కడ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వికారాబాద్ ప్రాంతంలోని దామగుండం అడవిలో రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడాన్ని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాడార్ స్టేషన్ ఏర్పాటు కు అనుమతులు ఇవ్వడం ఏమిటని ఆయన అన్నారు. ఈ రాడార్ ఏర్పాటు ఐతే వంద కిలోమీటర్ల మేరకు రేడియేషన్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడతారని వివిధ రకాలకు చెందిన పన్నెండు లక్షల చెట్లను నరికి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం దళిత బంధును పకడ్బందీగా అమలు చేయగా ఇప్పుడు ఈ ప్రభుత్వం ముందుకు తేవడం లేదని ఆయన అన్నారు.రెండో విడత దళిత బంధు పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఉన్న నిధులను ఇతర పథకాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు.వికారాబాద్ నుండి తాండూరు వరకు గలా ప్రధాన రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నదని,ముఖ్యమంత్రి కొంత జిల్లాలో కూడా రోడ్లు అతి దుస్థితికి చేరిన పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఒట్టి మాటలు మాట్లాడకుండా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,కొన్ని రోజుల్లోనే ఇంత వ్యతిరేకత రావడం దురదృష్టమని ఆయన అన్నారు.ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు: శ్రీశైల్ రెడ్డి, రాజు గౌడ్, వెంకట్ రెడ్డి, నరేందర్ గౌడ్, వీరేందర్ రెడ్డి, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత సంస్థ సేవలు అభినందనీయం

● విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
● దోమ మండల ఎంఈఓ వెంకట్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కిట్స్ (బ్యాగ్‌లు, మ్యాట్‌లు, చెప్పులు) పంపిణి చేస్తున్న అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చిన్నప్పుడే లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని దోమ మండల ఎంఈఓ వెంకట్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

విద్యార్థి పాఠశాల దశలోనే క్రమశిక్ష నేర్చుకోవాలని సూచించారు. ఇంటి దగ్గర తల్లిదండ్రులను, పాఠశాలలో ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి మిమల్ని చదివిస్తున్నారని, మీరు ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంకిత సంస్థ బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు.

విద్యార్థులకు అందజేసిన కిట్స్ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంకిత సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, మాజీ ఎంపిటిసి రాములు, జర్నలిస్టు ఆంజనేయులు, ఎమ్మార్పీ శ్రీశైలం, పాఠశాల కమిటీ చైర్మన్ నసీమ బేగం, గ్రామ యువకులు రాము, యాదగిరి, ప్రవీణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపుజీ విగ్రహ ప్రతిష్టాపన

## ★ఉద్యమాల కొండ లక్ష్మణ్ బాపూజీచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 27):తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో ఉద్యమాల కొండా లక్ష్మణ్ బాపూజీ అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సంద చెరువు కట్టపై జిల్లెలగూడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు సుధాకర్ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో పాటు అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి తో కలిసి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మొదట తెలంగాణ ఉద్యమకారుగా పద్మశాలిలో ఉండడం చాలా గర్వకారణం అని కొనియాడారు. వారి యొక్క నైపుణ్యం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, ముత్తంగి కరుణానిధి, ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, శ్రావణ్ కుమార్, గౌరీ శంకర్, ప్రభాకర్ రెడ్డి, మద్దిరాజశేఖర్ రెడ్డి, బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ మీర్పేట్ గాజుల మధు, జిల్లెలగూడ పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ.... రెండు గఫాలుగా మంత్రిగా డిప్యూటీ స్పీకర్గా సేవలందించారని ముల్కీ ఉద్యమం నుండి మునిటి తెలంగాణ ఉద్యమం దాకా ముందుండి నడిపించారని కార్మికులను చేతివృత్తుల వారిని సమీకరించి సహకార రంగా పరిధిలోకి తీసుకొని వచ్చారని అన్నారు. బీసీ స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కాకా కాలేల్కర్ కమిటీ మండల కమిషన్లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లతో పాటు రాజాధికారంలో బీసీలకు వాటా దక్కేలా చూడాలని నివేదించారని అందెల తెలిపారు. ప్రభుత్వాలు సమగ్ర కులగలను చేపట్టి ఆ దిశలో ముందడుగు వేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.





# పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారు

▶▶ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు ▶▶ ముఖ్య అతిథులుగా హాజరైన అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ మనోహర్‌రెడ్డిలు ▶▶ గత యేడాది ఇంటర్ ఎంపిసి, బి.పి.సి, సి.ఇ.సిల్లో ప్రతిభచూపిన **6**మంది విద్యార్థులకు రూ. **45**వేల ప్రోత్సాహకం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి అన్నారు. చదువుపట్ల మక్కువ, విషయ పరిజ్ఞానం పట్ల ఆసక్తి ఉండి ప్రణాళికాబద్ధంగా విద్యాభ్యాసం చేస్తే సునాయసంగా విజయాలు దరిచేరుతాయని ఆయన సూచించారు. మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ సబేరా ఖాతూన్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపిసి, బి.పి.సి, సి.ఇ.సి గ్రూపుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 6మంది విద్యార్థినీ , విద్యార్థులకు అభ్యుధయ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో గ్రూపులో ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 5వేల రూపాయలు మొత్తంగా 45వేల రూపాయల ప్రోత్సాహకాన్ని చైర్మన్ పద్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆంగ్ల మాధ్యమం ఎంపిసి గ్రూపులో 95శాతం మార్కులు సాధించిన చిక్కుడు మానసకు ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు, 93 శాతం మార్కులు సాధించిన జటావత్ అరవింద్‌కు ద్వితీయ బహుమతి కింద 5వేల రూపాయలు, అదే విధంగా ఆంగ్లమాధ్యమం బి.పి.సి గ్రూపులో 96.1 శాతం మార్కులు సాధించిన జెల్ల కిషోర్‌కు ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు, 90.2 శాతం మార్కులు సాధించిన చీపురి లహరికి ద్వితీయ బహుమతి కింద 5వేల రూపాయల నగదు ప్రోత్సాహాకాన్ని అందజేశారు. ఆంగ్లమాధ్యమం సి.ఇ.సి గ్రూపులో 91శాతం మార్కులు సాధించిన ఎస్.డి. నజ్మాకు ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు, అదే విధంగా 85శాతం మార్కులు సాధించిన సూధజణి శ్రావణికి ద్వితీయ బహుమతి కింద 5వేల రూపాయలను ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి అందజేసి ఆయా గ్రూపుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుధయ భారత్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలే కాకుండ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాభివృద్ధి, వసతుల కల్పనతో పాటు పేద విద్యార్థులకు తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి ఉత్తమ మార్కులు సాధించడానికి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు చైర్మన్ ఎస్.పి.ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సబేరా ఖాతూన్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 27) ః చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ సాధనకు ఆహర్నిశలు కష్టపడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు అడ్డెట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.... నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులల్లో ఒక్కడు కొండా లక్ష్మణ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుక్కుగా పాల్గొన్నాడని తెలిపారు. నిఖార్సయిన తెలంగాణ వాధి, తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని అన్నారు. చేనేత సహకార రంగానికి కూడా కృషి చేశాడన్నారు. తెలంగాణ సాధనకు ఆహర్నిశలు కష్టపడ్డారన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, శర్వలింగం, బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, జయశంకర్, మధుసూదన్‌రెడ్డి, శంకరాచారి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, ప్రకాష్‌గణేష్, హర్సిత్, ప్రకాష్, భార్గవ్‌రెడ్డి, జైసింహ, రఘునాథ్‌రెడ్డి, నవీన్, ఉపేందర్, త్రినేత్ర, శ్రీతంచంద్రం, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పంచాయితి పారిశుద్య కార్మికులకు వైద్య పరీక్షలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 27) : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండల కేంద్రం రైతు వేదికలో పంచాయితి పారిశుద్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ అమృత జోసేఫ్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయితి లో పని చేస్తున్న కార్మికులందరికి వైద్య శిభిరం నిర్వహించారు. అనంతరం కార్మికులందరికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్మికులు 55 మంది హజరయ్యారు. 25 మందికి బిపి 10 మందికి ఉన్నట్టు డాక్టర్ నిర్ధారించారు. వారిందరికి తగిన ఔషదాలను ఇచ్చారు. ఈ శిబిరంలో ఏఎన్‌ఎమ్‌లు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# 'వకీల్'సాబ్ న్యాయపోరాటం అపూర్వం

## – న్యాయం కోసం వెనకడుకు వేయలేదు – స్పాంజ్ ఐరన్ పరిశ్రమల నిర్మూలనకు కృషి చేస్తా – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు27): కాలుష్య కారక పరిశ్రమలపై సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి చేసిన న్యాయ పోరాటం అపూర్వమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గంలో వకీల్‌సాబ్‌గా పేరు గడించిన సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కాలుష్య కారక పరిశ్రమలపై రాజీ లేని సుదీర్ఘ పోరాటంచేసిన తీరు గొప్పదన్నారు. ఎన్ని అవాంతరాలు, ఒత్తిడులు ఎదురైనా సాహసమే తన ఊపిరిగా స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై 20 ఏళ్ళపాటు చేసిన పోరాటాన్ని రైతులు ఎప్పటికి మరచిపోరని అన్నారు. స్పాంజ ఐరన్ పరిశ్రమలు ప్రభుత్వం వ ద్ద డిపాజిట్ చేసిన మొత్తాన్ని రైతులకు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుదీర్ఘమైన న్యాయ పోరాటానికి దైర్య్హ సాహసాలే కారణమని కొనియాడారు. కృషి పట్టుదలతో ఏళ్ల తరబడి న్యాయ స్థానంలో నేటి వరకు పోరాడి రైతులు, ప్రజల మన్ననలు పొందారని అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆదారంగా పరిశ్రమలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. నియోజకవర్గంలో వీరేందర్ రెడ్డి న్యాయ పోరాటం అందరికి ఆదర్శమన్నారు. న్యాయవాద వృత్తితో పాటు రాజకీయ రంగంలో కూడా వీరేందర్ రెడ్డి ప్రజలకు సేవ చేశాడని ప్రశంసించారు. తండ్రికి తోడుగా వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందించిన తాండ్ర శ్రావణ్ రెడ్డి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట్రాం రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, బాల్‌రాజ్ గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, తుపాకుల శేఖర్, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చిలకమర్రి రవీందర్ రెడ్డి, ఆగీరు రవి కుమబార్ గుప్త, రాయికల్ శ్రీను,ముబారఖ్, సీతారాం, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ

## చైర్‌పర్సన్ బరిగేల హేమలతరాజు గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 27): తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని ఆయన ఉద్యమల ఊపిరి అని మున్సిపల్ చైర్ పర్సన్ బరిగేల హేమలత రాజుగౌడ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ...1969లో తొలి దశ పోరాటంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదవినికూడ త్యజించిన త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కౌన్సిలర్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్‌గౌడ్, మౌనికమహేందర్, పద్మశివయ్యగౌడ్,బాకీ విలస్,భవాన సుధాకర్, సప్పిడి లావణ్య రాజు, రాజమోని రాజు ముదిరాజ్,కమీషనర్ వెంకట్‌రాం, పర్వతాలు,వెంకటేష్, భార్గవ్,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 27): కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రెషర్స్‌డే హంగామా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంగరాజు మాట్లాడుతూ..విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మంచి విద్యతోనే సాధ్యమని అన్నారు. పూర్వ విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుంకర్ రమేష్, సైదులు, జయమఫి, పర్వతాలు గౌడ్,రామారావు, రామిరెడ్డి, శ్రీనివాస్, ప్రమీల,రాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి చిరునామా లేక పేదలకు చింత

● ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు ● ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలలో నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించాలి ● 12,13వ డివిజన్లలో నివసించే నిరు పేదలకు న్యాయం చేయాలి ● కార్పోరేటర్లు బోమ్మక్ కళ్యాణ్ కుమార్, దానగళ్ళ అనితా యాదగిరి


నిరుపేదలకు ఇంటి నెంబర్లు కేటాయించాలని వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః ఇంటి చిరునామా లేక ప్రభుత్వ పథకాలు పేదలకు అందడం లేదని బోడుప్పల్ కార్పొరేషన్ 12 డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్, 13 వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ల అనితా యాదగిరిలు అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయం లో మేయర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశం లో12,13వ డివిజన్‌లలోని నిరుపేదలు ఇబ్బందులు పడకుండా ఇంటి నెంబర్లు కేటాయించాలని నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 12,13వ డివిజన్‌లలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంతో, ఇండ్లను నిర్మించుకున్నారని,మౌలిక సదుపాయాలు రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు వారికి ఇంటి నెంబర్లు కేటాయించలేదని అన్నారు. నిరుపేదలకు చిరునామా లేక ప్రభుత్వం నుండి రావల్సిన పథకాలు అందక పోగా నిరుద్యోగులు, కష్టపడి చదివి ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన కూడా సరియైన చిరునామా లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ఇప్పటికైనా వెంటనే పేదలకు ఇంటి నెంబర్లు కేటాయించేలా చూడలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ రామలింగం తదితరులు ఉన్నారని తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
● కుల్కచర్లలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు, డివైడర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... గత ప్రభుత్వం ఒకవైపు రోడ్డు వేసి మరోవైపు వదిలేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే శిష్యులను ప్రారంభించామని చెప్పారు. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, శివరాం నాయక్, యూత్ అధ్యక్షులు జంగయ్య, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఆనందం, మండల నాయకులు శివరాం, వెంకటయ్య గౌడ్, బాల్ రెడ్డి, నర్సిములు, విఠల్, మోత్కూరు వెంకటేష్, ఎల్లయ్య, వెంకటయ్య, రఘునాథ్ రెడ్డి, క్రిష్ణయ్య, ఆంజనేయులు, నర్సిములు, గోవర్ధన్ రెడ్డి, వెంకటయ్య, ఘనపూర్ శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీను, భరత్ రెడ్డి, బాను, మురళి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

● యాలాల బాలుర పాఠశాలలో పోస్టర్‌ను విడుదల చేస్తున్న షీ టీం సభ్యులు





యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని షిటీమ్ ఇన్చార్జ్ శేఖర్ అన్నారు. శుక్రవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్,ట్రాఫిక్ రూల్స్, ఈవ్ టీజింగ్,పోక్సో,షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్యలపై,ర్యాగింగ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ శేఖర్ మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరేమార్గం లేదన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షీ టీమ్ డయాల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్,భరోసా సెంటర్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం సిద్రరాములు, జిల్లా పోలీస్ కళాబృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 24): విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి యువజనోత్సవాల సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విజ్ఞన మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పరికరాలను తిలకించారు. సైన్స్ ప్రదర్శనతో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపోందించుకోవచ్చునని తెలిపారు. విజ్ఞాన మేళాలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, ఎంఈవో రాంరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన మేళాలో మాట్లాడుతున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

## ఎనీమియా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా


వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః
మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన ఎనీమియా ముక్త్ భారత్ పోస్టర్ ను కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తమ చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: టి. రఘునాథ్ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా: ఎం. సరస్వతి, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ మేళలో పాల్గొన్న కొత్తపల్లి విద్యార్థి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః జిల్లాస్థాయి యువజన ఉత్స వాలలో భాగంగా నిర్వహిం చిన జిల్లా స్థాయి సైన్స్ మేళా (2024- 25)లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్స్ మే లకు ఎన్నిక కావడం జరిగింది.ఇట్టి సైన్స్ మేళను జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మరియు కొడంగల్ తహసీల్దార్ ప్రారంభించారు. అయితే వర్షాకాలంలో కరెంట్ స్తంభాల దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రతి సంవత్సరము ఎంతో మంది మనుషులు, జంతువులు చనిపోతుంటాయి దీనికి పరిష్కారంగా తయారు చేసిన సేఫ్టీ డివైస్ కు గాను ప్రథమ బహుమతి వరించింది. ఇట్టి బహుమతిని పదవ తరగతి విద్యార్థి గాడి శివ,గైడ్ టీచర్ జి.రవికుమార్ లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహరెడ్డి,జిల్లా సైన్స్ ఫోరం విశ్వేశ్వర్, కొడంగల్ తహసిల్దార్ విజయ్ కుమార్, కొడంగల్ ఎంఈఓ రామ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గైడ్ టీచర్ రవి కుమార్ జిల్లా స్థాయిలో ఎన్నిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషంతో శుభాకాంక్షలు తెలపడం జరిగింది.గ్రామస్తులు విద్యార్థి గాడి శివకు,గైడ్ టీచర్ జి.రవికుమార్ ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లికి శుభాకాంక్షలు తెలిపారు.

## డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నికైన కనకం మొగులయ్యకు సన్మానం


కనకం మొగులయ్యను సన్మనిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః
కుల్కచర్ల మండల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో కనకం మొగులయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మారుమూల ప్రాంతం నుండి డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నిక అవడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, ఎస్టీ సెల్ నాయకులు శివరాం నాయక్, మండల నాయకులు తమ్మలి రాంచంద్రయ్య, కృష్ణయ్య, భరత్ రెడ్డి, బక్కని శ్రీను, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

★కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో జన్మదిన వేడుకలకు హాజరైన ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త





కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో వీరాంజనేయ హెల్త్ మూవర్స్, రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రొప్రైటర్ లింగారం సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త, కొత్తూరు మున్సిపాలిటీ సీనియర్ నాయకులు వీరమొని దేవేందర్‌ముదిరాజ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి శేఖర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేయించి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంపిణీ చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ నిస్వార్థ సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న ఎల్లారం శేఖర్‌రెడ్డి భావి రాజకీయజీవితంలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. షాద్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా వీర్లపల్లి శంకర్ గెలుపుకు ఎల్లారం శేఖర్‌రెడ్డి అవిశ్రాంతంగా కృషిచేసినట్లు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడేవారికి సముచిత స్థానం దక్కుతుందని, రాబోవు రోజుల్లో ఎల్లారం శేఖర్‌రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ మరింతగా వినియోగించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాసుల జంగయ్య, ఎర్రోళ్ల జగన్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు చింత సాయి, తేజేశ్వర్, విశాల్, నందు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాలాజీ ఫేస్ టు లో జన శిక్షణ సంస్థాన్ ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 27): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్లో శ్రీ సాయి బాలాజీ ఫేస్ టు కమ్యూనిటీ హాల్ లో జన శిక్షణా సంస్థాన్ కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి ప్రారంభించారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ శ్రీ సాయి బాలాజీ నగర్ ఫెస్ టు కమ్యూనిటీ హాల్లో జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆమె చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాముగౌడ్ చంద్రపాల్ రెడ్డి, పరమేష్ మల్లికార్జున్, మూర్తి, రమేష్ రెడ్డి, వెంకట నరసింహారావు, కేశవర్ధన్ రెడ్డి, గోపి కృష్ణ, కులకర్ణి సంపత్, పవన్ కుమార్, కమిటీ సభ్యులు జన శిక్షణ సంస్థ సభ్యురాలు శ్రీలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయుటీఎస్ మండల నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 27): పీఆర్‌టీయు టీఎస్ కందుకూరు మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నికల అధికారి రామ్‌భూపాల్‌రెడ్డి అధ్యక్షతన ఎన్నుకుని ప్రమాణస్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్య గుప్త,ఉపాధ్యాక్షులు ధనుంజయ, ప్రధానకార్యదర్శి దేవేందర్ నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు కాట గోపాల్, మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి రామానుజమ్మ, కార్యదర్శి నర్సింహులులను ప్రకటించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పీఆర్‌టీయు ఎల్లప్పుడు ముందుంటుందని, పీఆర్సీ ఫిట్‌మెంట్ 50 శాతం సాధిస్తామని ఈసందర్భంగా తెలియజేశారు. నూతనంగా ఎన్నికైనా కమిటీ సంఘం పటిష్టతకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పత్రిక సంపాదక సభ్యులు జగన్మోహన్ గుప్త, సుభాష్‌రెడ్డి,కె. గోవర్ధన్, సల్మాన్, పరమేష్, ధర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలిదశ ఉధ్యమనేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు గోవిందు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, తెలంగాణ బ్లాక్ వాయిస్ వాలీంటీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీచేశారు. ఈసందర్భంగా తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమం కొరకు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన సర్వస్వాన్ని త్యాగం చేసాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్లాక్ వాయిస్ వాలీంటీర్లు, గ్రామస్థులు పాలాది సైదులు , ఈశ్వర్, వరుణ్, అజయ్, శివరాజ్, నర్సింహా, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్‌ను సన్మానించిన మున్నూరు సంఘం

-మున్నూర్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా -డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్ధన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 27) ః చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మీర్జాగూడ గ్రామానికి చెందిన తుమ్మలపల్లి జనార్దన్ ఎన్నికకావడంతో శుక్రవారం చేవెళ్ల మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్దన్ మాట్లాడుతూ.... రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మున్నూరుకాపులు రాజకీయాల్లో, ఆర్థికంగా ఎదగాలన్నారు. మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు జి.శ్రీశైలం, ఈర్లపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, సంఘం సభ్యులు మున్నూరు దామోదర్, జి.నరేష్, హకీంకుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు రేబిస్ టీకాలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):జల్ పల్లి మున్సిపాలిటీ, షాహీన్ నగర్, ఫ్రైడే మార్కెట్ ప్లేస్ లో శుక్రవారం అంతర్జాతీయ రెబిస్ డే సందర్భంగా బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో రేబిస్ టీకాలు పంపిణి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాధి, కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి ప్రారంభించారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ. బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో మున్సిపాలిటీలో వీధి కుక్కల కాటు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా కుక్క కాటుకు గురైన ఎలాంటి ప్రాణహాని కలగదన్నారు. అనంతరం బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ. రేబిస్ డే సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీలో శుక్రవారం 284 పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. 8 కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయుటకు తరలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో బ్లూ క్రాస్ సంస్థ అధికారులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27):ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలిదశ ఉధ్యమనేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదుట పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కుసుమమాధూరి, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పద్మశాలీ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ , నాయకులు అవ్వారి శివలింగం, అప్పం శ్రీనివాస్, ఎంగలి ప్రసాద్, చిలివేరి వాసు, అరగొండ మధు, మామిడిశెట్టి రవి, చేనేత కార్మికులు,మండల పరిషత్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిచెందిన బీజేపీ నాయకుడి మాతృమూర్తి చిత్ర పటానికి నివాళులర్పించిన త్రిపుర గవర్నర్ నల్లూ ఇంద్రసేనా రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-27) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డెపల్లి పాపయ్య గౌడ్ మాతృమూర్తి వడ్డెపల్లి లక్ష్మమ్మ పది రోజుల క్రితం మృతి చెందగా గురువారం దశదిన కర్మ కార్యక్రమాలు జరిగాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే త్రిపుర గవర్నర్ నల్లూ ఇంద్రసేనా రెడ్డి శుక్రవారం తారామతిపేట గ్రామానికి విచ్చేసి లక్ష్మమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకుడు వడ్డెపల్లి పాపయ్య గౌడ్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. పాపయ్య తల్లి మృతి వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాసేపు కుటుంబ సభ్యులతో గడిపి పాపయ్యతో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రంగ జంగమయ్య గౌడ్, బండిగారి విష్ణు, మద్ది శివగౌడ్, గోవర్ధన్, తలగామ అంజయ్య, బుడిగె బాల్‌రాజ్, వడ్డెపల్లి లచ్చయ్య, వడ్డెపల్లి బాలయ్య, వడ్డెపల్లి పవన్, వడ్డెపల్లి శ్రవణ్, వడ్డెపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూసలు పుస్తకవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః బషీరాబాద్ మండలం గొట్టిక ఖుర్దు జిఖ హై స్కూల్ లో గొట్టిగఖుర్దు మణిపూసలు పుస్తకావిష్కరణ చేసి, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, రాజుల కాలంలో కవులు, పండితులు కవిత్వం రచనల పద్యాల ద్వారానే ఉద్యమాలకు ఊపిరి పోసి వాళ్ళు అలాంటి వాటికి ప్రాధాన్యత ఉండేది అలాంటిది ఈ చరవాణి వాడుకలో ఉన్న తరుణంలో ఇలాంటి కవి పరిచయం ఒడిచర్ల సత్యం రచించిన రచనలను మరువలేమని వారికి నా వంతు సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సంపాదకుడి (కవి) పరిచయం ఒడిచర్ల సత్యం మాట్లాడుతూ గొట్టిగ ఖుర్దు గ్రామం నుండి 50 మంది పూర్వ, ప్రస్తుత విద్యార్థి, విద్యార్థులు కలిసి నాలుగు ఉపాధ్యాయులు,120 పేజీల పుస్తకం, 450 కవితలు రాశారు. ఇందులో తల్లిదండ్రులు, గురువు, పల్లెటూరు, ప్రకృతి, ఆరోగ్యం, బడినీ ఉద్దేశించి కవితలు రాయడం జరిగిందన్నారు. ఈ పుస్తకం ప్రత్యేక గుర్తింపుకు దేశంలో తెలుగు రాష్ట్రాలు మొత్తం ప్రచురణ చేయాలని మన రాష్ట్రంలో మణిపూసల పుస్తకానికి ప్రత్యేక గుర్తింపు పొందాలని అందుకు అందరి సహకారం కావాలని తెలిపారు. అనంతరం గొట్టిగఖుర్దు మణిపూసలు రచించిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యా యులను అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి,మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.మాధవ రెడ్డి,వైస్ ఛైర్మన్ చందర్ నాయక్,పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అజయ్ ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీత సంపత్ కుమార్, మురళి కృష్ణ గౌడ్,శంకర్ రెడ్డి,రాజ వర్ధన్ రెడ్డి,శ్రీకాంత్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు టౌన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో మరింత వేగవంతం పెంచాలి

- వార్డులల్లో నెలకొని ఉన్న సమస్య లను పరిస్కారించాలి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మున్సిపల్ అభివృద్ధిపై చర్చిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః తాండూరు మున్సిపాల్టీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో మరింత వేగవతం పెంచాలి అని, వార్డులల్లో నెలకొని ఉన్న సమస్య లను వెంటనే పరిష్కరించాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్స్ తో ఎమ్మెల్యే పలు సమస్య లపై చర్చించారు మున్సిపల్‌లో ని వివిధ వార్డులల్లో నెలకొని ఉన్న సమస్య లను కౌన్సిలర్స్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు మిషన్ భగీరథ పనుల వల్ల ధ్వంసం ఐన రోడ్లను వెంటనే మరమ్మతు లు చేయాలి అని అన్నారు పట్టణంలో మొత్తం కరెంట్ పోల్స్ ఎన్ని ఉన్నాయి ఎన్నింటికి లైట్స్ వేశారు. అని ఎమ్మెల్యే అరా తీశారు దసరా పండుగ వరకు కరెంట్ సమస్య లేకుండా చూడాలి అని ఆయన అధికారులను ఆదేశించారు. శివాజీ చౌక్ నుండి మాల్ రెడ్డి పల్లీ వరకు వేంటనే సీసి రోడ్డు పనులు పూర్తి చేయాలి అని అన్నారు. కొత్త మున్సిపల్ కార్యాలయం సమీపంలోని లారీ పార్కింగ్ దగ్గర తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు మున్సిపల్ లో ఏర్పాటు చేసిన కొండా బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ స్వప్న, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్స్ నీరజ, ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్, రాముతో పాటు నేతలు మురళీ కృష్ణ గౌడ్, నర్సిములు, అభిబ్ లాల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు అనంతరం తాండూరు పట్టణ సమీపంలోని కంద నెల్లీ గుట్ట దగ్గర కేటాహించిన హిందూ ఉత్సవ సమితి కి సంబందించిన లేవలింగ్ పనులకు భూమి పూజ చేశారు ఈ భూమి పూజ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.



# నేడు నల్సార్ 21వ వార్షిక స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా హాజర్ కానున్న రాష్ట్రపతి
- గౌరవ అతిథులుగా హాజర్ కానున్న గవర్నర్, సీ.ఎం రేవంత్ రెడ్డిలు
- 57 మందికి బంగారు పథకాలు
- 592 మందికి డిగ్రీ పట్టాలు ప్రధానం చేయనున్నారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః

మేడ్చల్ జిల్లా శామీర్ పేట లోని నల్సార్ లా యూనివర్సిటీ 21వ, వార్షిక స్నాతకోత్సవం ఈ నెల సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు జస్టిస్ సిటీ ఆవరణలో నిర్వహించనున్నారు. ఈ స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజర్ కానున్నారు. అలాగే, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ పి. ఎస్. నరసింహలు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజర్ కానున్నారు. జస్టిస్ శ్రీ అలోక్ ఆరాధే (తెలంగాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్) ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించనున్నారు. అదేవిధంగా, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ కృష్ణ దేవరావు యూనివర్సిటీ వార్షిక నివేదికను సమర్పిస్తారు. ఇందులో, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ.ఎన్. వాసంతిలు పాల్గొంటారు. ఈ సందర్భంగా 57 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, వివిధ కోర్సులను అభ్యసించిన 592 విద్యార్థులకు, పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఇందులో, పీ.హెచ్.డి, ఎల్.ఎల్.ఎమ్, ఎమ్.బీ.ఏ, బీ.ఏ ఎల్.ఎల్.బీ, బీ.బీ.ఏ, పీ.జీ డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్మెంట్ కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః

కుల్కచర్ల మండల పరిధిలోనీ ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలి పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు పాండురంగయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు బదిలీ సాధారణ మని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ ఉన్న విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సుధ రాములు, మజీ ఎంపిటిసి పద్మ రాఘు గౌడ్, మాజీ ఎంపిటిసి సంధ్య ఆనంద్, ఉపాధ్యాయులు కిరణ్ కుమర్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యదయ్య, మహిమూద్, స్థానిక నాయకులు శంకర్, మహేష్, పోశయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ దార్శానికుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పీర్జాదిగూడ కార్యాలయ ఆవరణలో నగర మేయర్ అమర్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 27): ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు, 33 శాతం ఫిట్‌మెంట్, పీఆర్సీ, బదిలీ అయిన ఉపాధ్యాయుల రిలీవ్, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఖాళీగా ఉన్న పోస్టుల్లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులతో భర్తీ, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల అధ్యక్ష, కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మోయిజ్‌ఖాన్, మల్లేశ్, రహీం, అలీముద్దీన్, శివరాజ్, రమేశ్, వెంకటయ్య, మల్లప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నర్సిములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 27: కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

# తపస్ దోమ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ వెంకట్‌కు సన్మానం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27)ః దోమ మండలం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన బొంపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఇ.వెంకట్‌కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం దోమ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు ఎల్ వెంకటేష్,జిల్లా బాధ్యులు ఆర్.రాజు, బి.గోపాల్, ఆర్.శ్రీనివాస్, యు.గోపాల్,నవీన్, నారాయణ, రాజశేఖర, పృథ్వీ మండల బాధ్యులు వి.మల్లేష్ వెంకటేష్, వినోద్, బాలు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి దండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే..

- వారిని జాగ్రత్తగా చూసుకోవాలి
- లేదంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త



వయో వృద్ధులనుద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్త



జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అదనపు కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని మల్కాజిగిరి ఏ.ఎస్.రావు నగర్ లో వయోవృద్ధులతో వాక్ తాన్ నిర్వహించారు. ఈ ర్యాలీ ని మేడ్చల్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త మాట్లాడుతూ... వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారి సంక్షేమం కోసం పాటు పదాలని సూచించారు.తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎం.డబ్ల్యూ.పి.ఎస్.సి చట్టాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి యం. క్రిష్ణా రెడ్డి



వృద్ధులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ... వయోవృద్ధులకు సంబందించిన ప్రతి సమస్యను పరిశీలించి, పరిష్కారానికి చర్య తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని సి.డి.పి.వోలు స్వాతి, రేణుక, శారద, జిల్లా వయోవృద్ధుల కమిటీ ప్రెసిడెంట్ డా. నాగేశ్వర రావు, ఏ.ఎస్.రావు కమిటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణ మూర్తి, సెక్రటరీ రాంమోహన్ రావు, కమిటీ మెంబర్స్, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీ మార్గమే రాజమార్గం
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): కేసుల రాజీ కుదుర్చుకునేందుకు నేడు (శనివారం)రోజున జిల్లాలోని కోర్ట్ లలో న్యాయ శాఖ ఆద్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే నేడు న్యాయ వ్యవస్థ లోక్ అదాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నేడు జిల్లాలోని అన్నీ కోర్ట్‌లలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆద్వర్యంలో కేసులు రాజీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శిలాఫలకాలను తొలగించడం దారుణం

- చెత్తకుప్పలో వేసిన అధికారులపై మండిపడ్డ నార్సింగి మాజీ వార్డు సభ్యులు జల్లి వెంకటేష్ ముదిరాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27) : అధికారంలో ఉన్న సమయంలో తాము వేసిన అభివృద్ధి శిలాఫలకాన్ని తీసి చెత్తకుప్పలో పడేయడం దారుణమని నార్సింగి మాజీ వార్డు సభ్యులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ మండిపడ్డారు. తమను అవమానపరచాలనే ఉద్దేశ్యంతోనే అధికారులు శిలాఫలకాన్ని పగులగొట్టి చెత్తకుప్పలో పడేశారని అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు ముత్యాల బాలమ్మ ఇంటి నుంచి ఫణిభూషణ్ ఇంటి వరకు మంచినీటి పైపులైన్, సీసీ రోడ్ల పనులకు రూ.11 లక్షల నిధులతో 2019 లో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఆనాటి నార్సింగి సర్పంచ్ ప్రసన్న అశోక్ యాదవ్, వార్డు సభ్యులుగా ఉన్న తామందరం కలిసి శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. నేడు అభివృద్ధి పనుల పేరుతో శిలాఫలకాలను తీసి



చెత్తకుప్పలో పడేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తమను అవమానపరిచే ధోరణితోనే ఇలా చేశారన్నారు. నార్సింగి మున్సిపల్ అధికారులు శిలాఫలకాలను పగులగొట్టి చెత్తకుప్పలో పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు ఉంటే అధికారులకు కలిగిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వాటితో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేనప్పుడు తొలగించడం ఎంత వరకు సబబు అని అన్నారు. వెంటనే నార్సింగి మున్సిపల్ అధికారులు శిలఫలకాలు తొలగించిన చోటనే ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపుజీ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 27)ః స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపుజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నరేందర్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన తెలంగాణకు చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆయనను ఆదర్శంగా తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డిఈ. దివ్యజ్యోతి, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నౌకదళ రాడర్‌పై గళం ఎత్తిన యువ నేతలు

- రాడా ర్ ఏర్పాటు ఆలోచనను వెంటనే విరామించుకోవాలి
- బీసీ సంఘం రాష్ట్ర నేత రాజ్ కుమార్ డిమాండ్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః వికారాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని పూడూర్ మండలం ప్రాంతం లో ఏర్పాటు కు శ్రీకారం చుట్టిన నౌకదళం రాడా ర్ స్టేషన్ ఏర్పాటు ఆలోచన ను వెంటనే విరామించుకోవాలి వివిధ ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాండూరు టౌన్‌లో శుక్రవారం నాడు బీసీ సంఘం జాతీయ కార్యవర్గం సభ్యులు కే. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు పూడూర్ మండలం దామ గుండం అడవిలోని దాదాపుగా రెండు వేల తొమ్మిది వందల ఎకరాల భూములను కేంద్రం చేపట్టే నేవీ రాడార్ స్టేషన్ నిర్మించే విదంగా అనుమతులు ఇవ్వడం ఘోరం అని వారు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ఐతే వివిధ రకాలకు చెందిన పన్నెండు లక్షల చెట్లను కొట్టి వేస్తారు అని గుర్తు చేశారు. ఈ స్టేషన్ ఏర్పాటు ఐతే ఎన్నో అనర్థలు వస్తాయి అని వంద కిలో మీటర్ల వరకు రెడీ యేషన్ ప్రభావం ఉంటుంది అని అన్నారు పదుల సంఖ్యలో ని గ్రామాల ప్రజలు వివిధ రోగాల బారిన పడడం ఖాయం అని అన్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల నేతలు, విద్యా వంతుల వేదిక ప్రతినిధులు రామకృష్ణ, శివ కుమార్, శ్రీనివాస్, బుగ్గప్ప, సయ్యద్ సుకుర్, చారి, వెంకట్, దత్తు, టైలర్ రమేష్, బసంత్, బస్వారాజ్, సురేష్, ఉన్నారు.

# జాగృతి మహిళా కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27) తుక్కుగుడ మున్సిపాలిటీలోని జాగృతి మహిళా కళాశాల నందు సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థినులకు లకు స్వాగతం చెప్పే సందర్భంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్లు సరికొండ వెంకటేష్ గౌడ్, జయశ్రీ, పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, డి. విజయ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు జీవితంలో విజయం సాధించాలంటే ,జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, గొప్ప వారి జీవితాలను పరిశీలించాలని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు.



విజయానికి చదువే శక్తివంతమైన ఆయుధం అని, దాని ద్వారా మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. ఎస్ఐలు... ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరాగాంధీ, కల్పనా చావ్లా, కిరణ్ బేడీ, మొదలైన మహిళల గురించి చెబుతూ మహిళలు అనుకుంటే ఏదైనా సాధించ గల శక్తి సామర్థ్యాలు గలవారని ఆమె అన్నారు. లక్ష్యం లేని జీవితం గమ్యం లేని ప్రయాణం అని అన్నారు. సరైన లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని చేరుకునే ప్రణాళిక వేసుకుంటే జీవితం విజయవంతమవుతుందని అన్నారు. మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఎస్సై విజయ అన్నారు. శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాగృతి మహిళా కళాశాల విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం షీటీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షీ టీమ్ నంబరు 8712656425కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నూతన టీ స్టాల్ ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని నూతన కెసిఎల్ చాయ్ క్లబ్ హోటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కొత్త బలిజ రాజు, మాజీ ఎంపీటీసీ మలే కృష్ణయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య, పాంబడ ఆలయ మాజీ చైర్మన్ రాములు, మండల నాయకులు మొగులయ్య, బుచ్చయ్య, ఆనందం, వెంకట్రాములు, చంద్రయ్య, ఆనంద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

● పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)నేడు కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పిఎసిఎస్ డైరెక్టర్లు, సభ్యులు, రైతులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చేపట్టనున్న కార్యక్రమాలను ఆమోదించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా పోషణ మాసం వారోత్సవాలు



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 27): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభా బాలింతలు, గర్భిణి మహిళలు, కిషోర బాలికలకు పోషకాహారం విశిష్టత గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుం డా తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మహేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 27): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా హైడ్రా పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. హైడ్రా బాధితులకు నష్టపరిహారం అందిస్తూ గత ప్రభుత్వాల హాయంలో భవనాల నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేంత వరకు ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కొండా బాపూజీ జయంతి వేడుకలు

● పాల్గొన్నా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో శుక్రవారం నాడు ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలు జరుపున్నారు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కొండా బాపూజీ చేసిన సేవలు, త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేతలు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీశైల్ రెడ్డి తో పాటు స్థానిక నేతలు రాజు గౌడ్, వెంకట్ రెడ్డి, రాజప్ప, నరేందర్ గౌడ్, తో పాటు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లీ తండ్రి ప్రమోదిని దేవి, విట్టల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన ఉత్సాహం...

● అట్టహాసంగా యువజనోత్సవం

● అలరించిన సాంస్కృతిక పోటీలు

● ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



వివేకానంద చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికా



పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జడ్జీలు



సాంస్కృతిక పోటీల్లో భాగంగా నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27): జిల్లా స్థాయి యువజనోత్సవాలు/సాంస్కృతిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా (ఐఏఎస్) హాజరై మాట్లాడారు. యువతలో దాగి ఉన్న పోటీతత్వం, వివిధ అభిరుచులు, కళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలుగు లోకి వస్తాయని తెలిపారు. జిల్లా యువజన క్రీడల అధికారి జి.వి.గోపాల్ రావు మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో మొదటి స్థానం లో నిలిచిన విజేతలను రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి మొదటిస్థానంలో నిలిచిన విజేతలను జాతీయ స్థాయికి పంపిస్తామన్నారు. ఆనంతరం విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటారు. డిస్ట్రిక్ట్ సైన్స్ కౌన్సిల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజి కింద ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో ఆసక్తి కల విద్యార్థులు పాల్గొన్నారు. డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలు,ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న 630 మంది విద్యార్థులు పాల్గొని ఫోక్ డాన్స్,గ్రూప్ డాన్స్,ఫ్లోక్ డాన్స్ స్లో లో,లోక్ సాంగ్ గ్రూప్,ఫ్లోక్ సాంగ్ స్లోలో,పెయింటింగ్, ఎస్సె రైటింగ్, పోయేట్రి,ఎలెక్ట్రిషన్ మరియు హ్యాండి క్రాఫ్ట్ పోటీలలో పాల్గొనడం జరిగింది. సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, పాల్గొన్న కళాకారులకు పార్టిసి పేషన్ సర్టిఫికెట్లు అంద జేశారు.సాంస్కృతిక పోటీల్లో భాగంగా నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు పాఠశాల ల,కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అటు శుభ్రత... ఇటు జల సంపద

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహా నగరాన్ని సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా మార్చాలనే గౌరవ ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీతో పాటు, భూగర్భ జలాలు పెంచాలనే గౌరవ సీఎం ఆలోచన, ఆదేశాల మేరకు.. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని గాంధీ జయంతి నాడు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ పై జలమండలి సీజీఎంల నుంచి కిందిస్థాయి మేనేజర్ అధికారి వరకు వర్క్ షాప్ నిర్వహించారు. ఖైరతాబాద్‌లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎండీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... ఈ స్పెషల్ డ్రైవ్ లో తరచూ వచ్చే సీవరేజ్ సమస్యలపై వచ్చే ఫిర్యాదుల్ని తగ్గించుకోవడంతో పాటు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపెట్టాలని తెలిపారు. రోజూ అధికశాతం ఫిర్యాదులు సీవరేజ్ సమస్యలపైనే వస్తున్నాయని.. వాటికి ఒక శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మన హైదరాబాద్ ను శుభ్రంగా మార్చాలని చెప్పారు. ఈ 3 నెలల పనితీరు ఎంసీసీ ఫిర్యాదులపై ప్రభావం చూపిస్తుందని వివరించారు. ఈ డ్రైవ్‌లో సమర్థంగా పనిచేస్తే 30-40% ఫిర్యాదులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ స్పెషల్ డ్రైవ్ లో మురుగునీటి నిర్వహణపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.భవిష్యత్తులో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ లేకుండా చెయ్యడానికే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎండీ సూచించారు. గతేడాది హైదారాబాద్ లో భూగర్భ జలాలు క్షీణించడం వల్ల ట్యాంకర్ల డిమాండ్ ఏర్పడిందన్నారు. కానీ భవిష్యత్తులో ఇలాంటివి పునావృతం కాకుండా ఉండేందుకు ప్రజలంతా తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు పెరిగి.. తద్వారా నీటికి ఇబ్బందులు ఉండవన్నారు.

ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. ఒక నగర శుభ్రత, దాని మురుగునీటి నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందన్నారు. జలమండలి ఎంత పెద్ద ప్రాజెక్టులు చేపట్టినా.. క్షేత్ర స్థాయిలో నిత్యం చేసే తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణనే ప్రజలంతా గమనిస్తారన్నారు. దానిపైనే మన పనితీరు అంచనా వేస్తారని చెప్పారు. అటు ఇంకుడు గుంతల నిర్మాణం కూడా ముఖ్యమని ఈడీ తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాల స్థాయులు పెంచి, ట్యాంకర్ల డిమాండ్ తగ్గించవచ్చని వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ విజయం అంతా క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులపై ఆధారపడి ఉందని అభిప్రాయపడ్డారు. రెవెన్యూ డైరక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఇంకుడు గుంతల నిర్మాణంపై సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సింగిల్‌విండో సేవలను అర్హులైన రైతులంతా సద్వినీయోగం చేసుకోవాలి

★డిసిసిబి ద్వారా ఐటి రిటర్న్ లేకుండా రూ.40ల వరకు విద్య, గృహరుణాలు ★వానాకాలం పంటలసాగుకు అవసరమైన ఎరువులు సింగిల్‌విండోలో సిద్ధంగా వున్నాయి ★మహాజన సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 27): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సేవలను అర్హులైన రైతులందరు సద్వినీయోగం చేసుకోవాలని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త కోరారు. జిల్లా కో-ఆపరేటివ్ సొసైటి ద్వారా ఎలాంటి ఐటీ రిటర్న్ లేకుండానే 40లక్షల రూపాయల వరకు విద్య, గృహ రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు సింగిల్ విండో కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ గంప వెంకటేష్ ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మొదటి వారంలో ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధరను పొందాలని ఆయన రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు ప్రోత్సాహకంగా 500 రూపాయలు అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం ఉన్న రైతులకు ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల వరకు రుణాలు అందివ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా ఐటీ రిటర్న్స్ కట్ట కున్నా, వ్యవసాయ పొలం ఉన్న రైతుల పిల్లల పై చదువుల నిమిత్తం, విదేశాలకు వెళ్లే వారికి 40లక్షల రూపాయల వరకు విద్య రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని గంప వెంకటేష్ కోరారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు చెందిన 388 మంది రైతులు రుణమాఫీకి ఎంపికయ్యారని, అందుకుగాను 215 మంది రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ ని రాష్ట్ర ప్రభుత్వం వర్తింపజేసినట్లు తెలిపారు. ఇందుకొరకు 100, 93,350 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. మిగతా 173 మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ త్వరలోనే చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆమనగల్లు సింగిల్‌విండో ద్వారా రైతన్నలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రైతన్నలకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, నేరుగా సింగిల్ విండో కార్యాలయానికి వచ్చి అవసరమైన ఎరువులను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, బి. వెంకటయ్య, సేవ్య, దొల్యా, చేగూరి వెంకటేష్, శ్రీపాల్, గడిగే చెన్నమ్మ, ఎనమల జంగమ్మ, డిసిసిబి బ్యాంకు మేనేజర్ గోపాల్, సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్ రెడ్డి, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు యధావిధిగా కొనసాగించాలి

★బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబరు 27):పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కు ఆయన పేరు యధావిధిగా కొనసాగించాలని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసులు గుప్తా ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాదాపు 150 మందితో పాత గ్రామపంచాయతీ సర్కిల్ నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బాలాపూర్ మండల రెవెన్యూ తాసిల్దార్ ఇంద్ర దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాళ్ళ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మనకే కావాలని పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఎంత ఘోరంగా బలి అయ్యారో అని అందరికీ తెలిసిన విషయమే అని ఆయన అన్నారు. ఆత్మబలిదానం ఒక వైశ్యులకే కాదు యావత్ రాష్ట్రానికి అన్ని కులాలు, మతాల వారికి ఒక కనువిప్పు అని అన్నారు. ఆయన దీక్ష చేసి ఎంత ఘోరంగా మరణించారో యావత్ దేశానికి తెలుసునని ఆయన చేసిన ఆత్మ బలిదానాన్ని గుర్తించి 1985 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంగా నామకరణం చేయడం జరిగిందన్నారు. కావున దయచేసి తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తీయడం వల్ల ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతింటాయని ఆర్యవైశ్యులను అవమానపరిచినట్లు అవుతుందని కావున తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యధావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై బాలాపూర్ మండలం రెవెన్యూ అధికారి ద్వారా ముఖ్యమంత్రి ఈ విషయం తెలియజేయాలని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు వినతి పత్రంలో కోరారు.

# త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ

## – ఎమ్మెల్సీ నవీన కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెం బరు 27) :కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు మరు వలేని వని, అతను తెలంగాణ రాష్ట్ర సాదన కోసం చేసిన పోరాటం గొప్ప దని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి ఆయన మండల పరిషత్ కార్యాలయ ఎదురుగా ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూడు దశల ఉద్యమాలకు ఊపిరిపోసిన కొండా లక్ష్మణ్ బాపూజి విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, నిజాం నవాబు నిరంకుష పాలనపై పోరాటం చేశారన్నారు. తొలిదశ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని త్యాగం చేశారన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేఖ ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ వంటి ఉద్యమాల్లో ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన సమయంలో ఆయన దానిని చూడలేకపోవడం బాధాకరమన్నారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఆయన ఎంతో సేవ చేశారన్నారు. 1947లో కింగ్ కోఠి నుండి బయటకు వచ్చిన నిజాం నవాబ్‌పై బాంబులు విసిరిన ధైర్యశాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నరేందర్, వైస చైర్మెన్ నటరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంకాయల నారాయణ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రా పై రాజకీయాలు తగదు

## – భవిష్యత్ తరాల భవిత కోసం కలసిరండి

## – టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు27): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాచేసి నిర్మించిన కట్టడాలపై హైడ్రాను రంగంలోనికి దింపి కూల్చి వేతలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు దానిని రాజకీయం చేయడం తగదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని న ర్సింహులు హితవు పలికారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెబాబయ్య హాజరైన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మీడియాతో మాట్లాడారు. భవిష్యత్ తరాల భవిత కోసం ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కన పెట్టాలన్నారు. మంచి పని ఎవరు చేసినా వారికి అడ్డుపడకుండా సహకరించి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. హైడ్రా విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని అభినందించాల్సింది పోయి రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. పాలమూరు జిల్లాకు చెందిన నాయకుడు చెరువులు కుంటలు కాపాడే ప్రయత్నం చే స్తున్నాడని అన్నారు. చెరువులు, కుంటల్లో ఎవరు నిర్మాణాలు చేసినా అది తప్పేనని, అలాంటి పరిస్థితుల్లో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటి రంగాలను కాపాడే విదంగా ముందుకు పోవడం తప్పు కాదన్నారు. పార్టీ పరంగా తాను వేరే అయినప్పటికి ఇతరులు చేసే మంచి పనిని సమర్ధిస్తానన్నారు. సాగునీటి రంగాలను కాపాడి బావితరాలకు అందించేందుకు కృషిచేస్తున్న సీఎం రేవంత్ రె డ్డి చర్యలు సరైనవేనని అన్నారు. గత పదేళ్ళలో మూసీ పరిశుబ్రం చేస్తానని చెప్పిన గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. హైడ్రా పనులు మంచి ఫలితాలను రాబడుతుందని, దీనిపై రాజకీయ ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.

# పరిసరాలను పరిశుభరంగా ఉంచుకోవాలి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 27): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాని గ్రామ ప్రజలు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని సాయిరెడ్డిగూడలో స్వచ్చతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ, ఆశా మాదవి, గొల్ల దానయ్య, నర్సింహ, గోపాల్, యాదయ్య, చిలకమ్మలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27) : మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్చత హీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఫ్రైడే మార్కెట్ మార్కెట్‌లో ప్లాస్టిక్‌ను వాడవద్దని వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ జాతీయ రహదారిని ఆనుకొని నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించాలి : స్థానికుల డిమాండ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ జాతీయ రహదారిని ఆనుకొని వెంకన్న కుంటకు వెళ్లే తూమును ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కార్పోరేషన్ అధికారులు రెండు సార్లు కూల్చివేతలు చేపట్టినప్పటికీ మరల అదే చోట నిబంధనలకు విరుద్ధంగా ఇనుప చువ్వలతో నిర్మాణం చేపడుతున్నారు. ఆ నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు టౌన్‌ప్లానింగ్ అధికారులను కోరుతున్నారు. నిర్మాణం చేపట్టడం వల్ల ఈ రోడ్డుపై వర్షం నీరు పోవడానికి దారి ఉండదని అన్నారు. ఈ ప్రాంతంలో వర్షం నీరు భారీగా చేరుతుందని, రోడ్లన్నీ జలమయం అయ్యి వాహనదారులు వెళ్లడానికి వీలు లేకుండా ఉంటుందని అన్నారు. ఈ నిర్మాణం పనులు కార్పోరేషన్ అధికారులు వెంటనే నిలిపివేయకపోతే ఈ అంశాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు హెచ్చరించారు.

# మహాలక్ష్మీమాతను దర్శించుకున్న కౌన్సిలర్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 27): మహే రాష్ట్రలోని కొల్లాపూర్ లో వేలసిన మహాలక్ష్మీమాత శక్తిపీఠన్ని శుక్రవారం తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలరు బాదావత్ రవినాయక్ దర్శిం చుకు న్నారు. రవినాయక్ జన్మదిన సందర్భంగా అమ్మవార్ని దర్శించుకొన్న పందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలని భగవతుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో వీధి కుక్క స్వైర విహారం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 27) ః చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఇంద్రారెడ్డి చౌరస్తాలో శుక్రవారం ఓ వీధి కుక్క స్వైర విహారం చేసి ఇద్దరు వ్యక్తులను గాయపర్చింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారిని భయబ్రాంతులకు గురిచేసింది. రంగారెడ్డినగర్ కాలనిలో ఉంటున్న సూరత్‌సింగ్(15), శంకర్‌నాథ్(30)లకు కుక్కకాటు వేయడంతో రక్తగాయాలయ్యాయి. కుక్కకాటుకు గురైన వారిని స్థానికులు గుర్తించి చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. కుక్కకాటుకు గురైన వారు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

# పరోపకారం కన్నా మించింది లేదు..!



- నందారం అశోక్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- విద్యుత్ ఘాతం ఘటనలో రెండు పాడిఆవుల సాయం
- స్వంత ఆవును దానం చేసిన మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (సెప్టెంబరు27):ఎదుటి వారికి సహాయం చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని, పరోపకారానికి మించిన పుణ్యం మరోటి లేదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రంగంపల్లి గ్రామానికి చెందిన జవాజి లింగం యాదవ్‌కు చెందిన రెండు పాడి ఆవులు గురువారం విద్యుత్ ఘాతానికి గురై మృత్యువాత పడ్డాయి. పత్రికా కథనాలు, సామాజిక మాద్యమాల ద్వారా విషయం తెలుసుకున్న దాతలు నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఇందులో బాగంగానే షాద్‌నగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు చటాన్‌పల్లికి చెందిన నందారం అశోక్ యాదవ్ 90 వేల రూపాయలతో తమిళనాడు నుండి తెచ్చిన మేలు జాతి ఆవును అందించడానికి ముందుకు వచ్చాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో స్థానిక వెంకటేశ్వర ఆలయం వద్ద మేలు జాతీ ఆవుకు ప్రత్యేక పూజలు నిర్వహించి బాధితుడి జవాజి లింగం యాదవ్, అఖిల దంపతులకు అందించాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ యువ నాయకుడు నందారం అశోక్ ఈ ఘటనలో స్పందించిన తీరు ఎంతో గర్వనీయమన్నారు. యువకులంతా నందారం అశోక్‌ని ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే స్వంత ఆవు దానం..

పేదవారికి ఆపద వస్తే తనవంతుగా సమాయ సహకారాలు అందించే మాజీ ఎమ్మెల్యే లింగం యాదవ్ కుటుంబ పరిస్థితి గ్రహించి తన ఇంట్లో ప్రేమగా పెంచుకుంటున్న స్వంత ఆవును అతనికి దానంగా ఇచ్చారు. పాడి రైతులకు ఇబ్బందులు కలిగినప్పుడ ల్లా స్పందించే మాజీ ఎమ్మెల్యే బక్కని ఇప్పటికి 22 పాడి ఆవులను దానంగా ఇచ్చారు. విద్యుత్ ఘాతానికి రెండు ఆవులను పోగొట్టుకున్న లింగం యాదవ్‌కు తన వంతుగా ఆవును అందించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పాడిని నమ్ముకుని చాలా మంది జీవిస్తున్నారని అలాంటి వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని, ముందుగా పెద్ద మనస్సుతో స్పందించిన నందారం అశోక్ యాదవ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది జరిగినా వెలుగులోనికి తెచ్చి వారికి అండగా ఉంటున్న జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్, అజయ్ మిట్టు నాయక్, పేపర్ శివ, మహేష్ మాల, శ్రీరాములు, జగన్ నాయక్, సుదర్శన్, రంగంపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## యాచారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్‌లో ఎంపిక



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 27): జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు బాలికలు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల విద్యాపీఠ్ లో గురువారం నిర్వహించిన జోనల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ లో భాగంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అండర్ 17 విభాగంలో లివన్.ఆలేఖ్యలి అండర్ 14 విభాగంల క్రిషిక, సంధ్య, జాన్విలు ఎంపికయ్యారు. ఈ ముగ్గురు అక్టోబర్ నెలలో జిల్లా స్థాయిలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. వారికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పిజికల్ డైరెక్టర్ మల్లేశంను, అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ,ఆనంద్ జోసెఫ్, గోవర్ధనచారి, గోపాల్, బోజయ్య, సీతారాం, వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, జగదీష్ , విజయకుమారి, నీరజ, గాయత్రి, పద్మావతి, సునీత, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- పదిమంది అరెస్టు - 8 సెల్ ఫోన్లు - 23.410 వేలు నగదు స్వాధీనం



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27):. మండల పరిధిలో చింతపట్లలో పేకాట స్థావరంపై యాచారం పోలీసులు రైడ్ చేసినట్లు యాచారం సీఐ శంకర్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. పేకాట ఆడుతున్నారని విశ్వాసతో సిబ్బందితో పేకాట రాయుళ్లపై దాడులు నిర్వహించగా పదిమంది ని అరెస్టు చేసినట్టు తెలిపారు. వారి దగ్గర ఎనిమిది సెల్ ఫోన్లు, 23.410 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ బండ్లగూడ ఖల్సా 49వ వార్షిక సర్వసభ్య సమావేశం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 27): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ బండ్లగూడ ఖల్సా 49వ వార్షిక సర్వ సభ్య సమావేశాన్ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతా నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి పెంటారెడ్డి, కొలను తిరుపతిరెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, ఇబ్రమ్ బాలయ్య, మేకల మహేందర్, ఎన్ను శ్రీనివాసరెడ్డి, నీరుడు నరసమ్మ, కొంతం అరుణ రెడ్డి, రావుకు లింగం, కొంతం సంపత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమాదేవి, రమేష్, సిఈఓ ఎర్ర జైహింద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలిదశ ఉధ్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి ప్రక్కన కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి,మూడ అశోక్, బిఆర్ఎస్ నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, సిద్ధిగారి చెన్నయ్య, బ్రహ్మాచారి, మూడ వెంకయ్య, పాండు నేత, శేఖర్‌నేత, అశోక్‌రెడ్డి, భూపాల్, గూడెపు మహేష్, వెంకటేష్, మహేష్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఐటీయూసీ నాయకుడి బంధువు మృతి

### నివాళులర్పించిన సీపీఐ నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-27) : అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఏఐటీయూసీ నాయకుడు దాసరి ప్రసాద్ మామ అయిన గాజుల తిరుమలయ్య శుక్రవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి మృతుడి స్వగృహానికి వెళ్లి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్, దూపం నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## దృశ్య మాధ్యమం ద్వారా కార్మికులకు అవగాహన



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 27):దృశ్య మాధ్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సఫారీ కర్మచార్యులు ప్రతిరోజూ నిర్వహించే విధులలో భాగంగా వారు తీసుకోవలసిన జాగ్రత్తలు రోడ్లపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి కనబడేలా సూచికలు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ మేయర్ అన్నారు. అందుకు సంబంధించిన దృశ్యం మాధ్యమం ప్రదర్శనను కార్మికులకు ప్రదర్శించడం జరిగింది. ఈ సమావేశంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం దుర్గా దీప్లాల్ చౌహన్ నగరపాలక సంస్థ అధికారులు మేనేజర్ చంద్రకాంత్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, నరసింహ లక్ష్మయ్య కృష్ణ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రాము సానిటరీ జవాన్లు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షులు నాజర్ అలీ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 27) : కొందుర్గు మండల పిఆర్‌టియు టిఎస్ నూతన కమిటి ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు నాజర్ అలీ,ప్రదాన కార్యదర్శిగా వంశీదర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు వెంకట్‌రావు, మహిళ ఉపాధ్యక్షురాలు రజిత, కార్యధర్శి లింగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు బాద్యతగా విదులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అద్యక్షులు గోవర్ధన్‌యాదవ్, ప్రదాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఎన్నికల అధికారి శ్రీదర్‌రెడ్డి,పత్రిక సంపాదకులు కృష్ణరెడ్డి, చెన్నారెడ్డి, సురేష్ తదతరులు పాల్గోన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొందుర్గు మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 27 ) : విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుంది. వివరాలోకి వెళ్తే కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల చెంద్రయ్య(48) తన వ్యవసాయ పొలంలో బోరు మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలి ప్రమదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## పెచ్చులూడి శిథిలావస్థకు చేరిన మిషన్‌భగీరథ వాటర్ ట్యాంకు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 27): మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో నిర్మించిన మిషన్‌భగీరథ తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు ఆదర బాదరగా ట్యాంకు నిర్మాణం పూర్తిచేయడంతో నిర్మించిన కొన్ని సంవత్సరాలకే పెచ్చులూడి శిథిలావస్థకు చేరినట్లు కలకొండ గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు పెచ్చులూడిన ట్యాంకుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టని పక్షంలో ట్యాంకు కూలి ప్రమాదం జరిగే అవకాశమున్నదని ఆయన పేర్కొన్నారు. సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి కలకొండ మిషన్‌భగీరథ వాటర్ ట్యాంకుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.